క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక


ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

తలకొండపల్లి: మండలంలోని రాంపూర్ గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మధు కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడిగా పెంటయ్య, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మయ్య, కార్యదర్శిలుగా స్వామిగౌడ్, మహేష్, హరీశ్, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా శ్రవణ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎండీ అజ్జు, సలహాదారులుగా హరిమోహన్‌రెడ్డి, నరసింహగౌడ్, జంగయ్య నిమ్మల నరసింహ, అశోక్ రెడ్డి, అర్జున్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, కృష్ణ, శ్రీను పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని రక్షించండి

కలెక్టర్‌కు ఫిర్యాదు

హయత్‌నగర్: అబ్దుల్లాపూర్‌మెట్టు మండలంలోని కోహెడ గ్రామంలోని సర్వే నంబర్ 85లోని ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేస్తున్నారని వెంటనే అడ్డుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రాచారి గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. గతంలో ఈ సర్వే నంబర్ భూమిలో కొందరు పట్టాలు పొంది నివాసం ఉంటున్నారని, దానిని ఆసరా చేసుకుని సొంత ఇండ్లు ఉన్నవారు కొందరు తాత్కాలిక నిర్మాణాలు చేస్తూ స్థలాన్ని ఆక్రమించుకుంటున్నారని ఫిర్యాదు పేర్కొన్నారు. దీనిపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని పైఅధికారులు వెంటనే స్పందించి ఆక్రమణలను తొలగించాలని ఆయన కోరారు.

దళారులకు విక్రయించి మోసపోవద్దు

ఎంపీపీ కృపేశ్


వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కృపేశ్

ఇబ్రహీంపట్నం: పండించిన పంటను దళారులకు విక్రయించి రైతులు మోసపోవద్దని ఇబ్రహీంపట్నం ఎంపీపీ పి. కృపేశ్ సూచించారు. మంగళ్‌పల్లి పటేల్‌గూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగ పరుచుకోవాలన్నా. ఇప్పటివరకు 676 బస్తాలు(270.40 క్వింటాళ్లు) వరిధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లుకు తరలించినట్లు అక్కడున్న సిబ్బంది ఎంపీపీకి వివరించారు.

లయన్స్‌క్లబ్ పీఆర్‌ఓగా పాషా



ఆమనగల్లు: ఆమనగల్లు లయన్స్‌క్లబ్ పీఆర్‌ఓగా పట్టణానికి చెందిన ఎం.ఎ.పాషా 15వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2024–25 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నందుకు గాను పాషాను 15వ సారి పీఆర్‌ఓగా ఎన్నుకున్నారు. గత పదిహేనేళ్లుగా అవకాశం ఇచ్చిన లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్‌లు, సభ్యులకు పాషా కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యమంత్రి సమక్షంలో సొంత గూటికి..


రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న భిక్షపతి తదితరులు

మొయినాబాద్‌రూరల్: చేవెళ్లలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయమని, కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని ఎత్‌మార్‌పల్లి గ్రామ ఉపసర్పంచ్ భిక్షపతి అన్నారు. ఆరునెలల క్రితం బీఆర్‌ఎస్‌లో చేరిన ఆయన గురువారం సొంతగూటికి చేరారు. చేవెళ్ల ఇన్‌చార్జి భీమ్‌భరత్, ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి, పీసీసీ కార్యవర్గ సభ్యుడు షాబాద్ దర్శన్‌ల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కండువా కప్పుకున్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


కడ్తాల్: ముద్వీన్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి


మాడ్గుల: ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

మాడ్గుల: కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల కేంద్రంతో పాటు బ్రహ్మణపల్లి, అన్నబోయిన్‌పల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ అభ్యర్థి మల్లురవిని గెలిపిస్తే గ్యారంటీలను అమలు చేసేందుకు నిరంతరం మీ మధ్యే ఉంటారన్నారు. పార్లమెంట్ అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తీసుకువస్తారన్నారు. మతతత్వ పార్టీలను తరిమికొట్టి సెక్యులర్ పార్టీ అయిన కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్, ఎంపీటీసీ పాండుగౌడ్, మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ జగన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దళపతి గౌడ్, సీనియర్ నాయకులు సాయిరెడ్డి, యాదయ్యగౌడ్, వేణు గోపాల్‌రెడ్డి, భాస్కర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

కడ్తాల్: సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ముద్వీన్ గ్రామంలో మల్లురవికి మద్దతుగా పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభంజనం మొదలైందని, రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమన్నారు. ఆగస్టు 15 నాటికి రైతులకు రూ.2లక్షల రుణమాఫీని చేస్తామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఎక్వాయిపల్లిలో..

మండల పరిధిలోని ఎక్వాయిపల్లిలో పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ ఇంటింటికి వెళ్లి సంక్షేమం, అభివృద్ధి పథకాలపై ప్రజలకు వివరించారు. గ్రామ సమీపంలో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే, ఉపాధి కూలీ రూ.400 అందజేయడం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీని ఆదరించి హస్తం గుర్తుకు ఓటేసి మల్లు రవిని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్, ఎంపీటీసీలు శ్రీనివాస్‌రెడ్డి, ఉమావతి, రాములుగౌడ్, మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, భాస్కర్‌రెడ్డి, రాంచందర్‌నాయక్, జవహర్, హీరాసింగ్, డాక్టర్ శ్రీను, మహేందర్‌రెడ్డి, శంకర్, యాదయ్య, రామకృష్ణ, అశోక్, శేఖర్‌గౌడ్, తులసీరాం, కరుణాకర్, జంగయ్య తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజారంజక పాలన

తలకొండపల్లి: కాంగ్రెస్‌తోనే ప్రజారంజక పాలన సాధ్యమని కాంగ్రెస్ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత డేవిడ్‌లు అన్నారు. నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాంపూర్, గట్టుఇప్పలపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఏటా లక్ష ఉద్యోగాలు ఇస్తామన్న కేసీఆర్, రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ పదేళ్ల పాలించి ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. పదేళ్ల పాలనలో రేషన్ కార్డులు, ఇళ్లు ఇచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు. కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మిన్నాల డేవిడ్, శివ కుమార్, శ్రీనివాసురెడ్డి, దామోదర్, రమేష్, మాజీ ఎంపిటిసి వెంకటయ్య, ఆంజనేయులు, పాల్గొన్నారు.


ఇబ్రహీంపట్నం: ఓటు అభ్యర్థిస్తున్న దేవాగౌడ్

తుర్కయంజాల్‌లో..

భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధి తుర్కయంజాల్‌లోని శ్రీరామ్‌నగర్ కాలనీలో మున్సిపల్ చైర్ పర్సన్ మల్‌రెడ్డి అనురాధ , మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ, కిరణ్ కుమార్ రెడ్డి సతీమణి డింపుల్ రెడ్డిలతో కలిసి ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బొక్క రవీందర్ రెడ్డి, నాయకులు కొత్తకుర్మ శివకుమార్, సామ భీంరెడ్డి, స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించండి

ఆమనగల్లు: అభివృద్ధి కోసం పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆమనగల్లు వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డిలు కోరారు. మండలంలోని చింతలపల్లి గ్రామంలో గురువారం నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రవిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, నాయకులు శేఖర్‌రెడ్డి, మహేశ్, జంగయ్య, బాల్‌రెడ్డి, రంగారెడ్డి, శ్రీశైలం పాల్గొన్నారు.

చామల గెలుపు లక్ష్యంగా ప్రచారం

ఇబ్రహీంపట్నం: నాగన్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం ఆ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ వైస్ చైర్మన్ దేవాగౌడ్ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావాలంటే చామలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు నందకిషోర్, అజయ్, వినిత్, కార్తీక్, మెఘశ్యామ్, పార్టీ నాయకులు శ్రీహరి, శ్రీకాంత్, రాజు, రాకేష్, శివ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

తలకొండపల్లి: మండలంలోని ఇద్రాయిపల్లికి చెందిన రాచాలపల్లి లక్ష్మయ్య (64) అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్‌లు బాధిత కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ప్రభాకర్ రెడ్డి రూ. 3000, శ్రీనివాసుయాదవ్ రూ. 3000 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో రాజు, సాయి, కిరణ్, నరేష్, రవి, మహేష్, రమేష్, యాదయ్య పాల్గొన్నారు.

మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యం

ఎంపీపీ కొప్పు సుకన్య

యాచారం: మోదీతోనే దేశ రక్షణ, అభివృద్ధి సాధ్యమవుతుందని, మూడోసారి మోదీ ప్రధాని కావాలంటే కమలం గుర్తుకు ఓటేసి భువనగిరి ఎంపీగా బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని ఎంపీపీ కొప్పు సుకన్య ప్రజలను విజ్ఞప్తి చేశారు. మండంలోని మల్కిజ్‌గూడలో గురువారం ఉపాధి కూలీలతో ఆమె మాట్లాడారు. గ్రామాల్లోని అభివృద్ధి పనులకు రాష్ట్ర సర్కార్ నుంచి పైసా నిధులు రావడం లేదని, ఉపాధి పనులు, సీసీ రోడ్లు, నర్సరీలు, మొక్కల పెంపకం, డంపింగ్ యార్డులు, శ్మశానవాటికలు తదితర అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వమే నిధులు మంజూరు చేస్తుందని చెప్పారు. కేంద్రం నిధులతోనే గ్రామాల్లోని కాలనీలన్నీ సీసీ రోడ్లుగా మారాయని తెలిపారు. భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను ఉపాధి కూలీలకు, గ్రామస్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మల్కిజ్‌గూడ మాజీ ఉప సర్పంచ్ నరేష్, నాయకులు రవి, శ్రీకాంత్, మోగి, రమేష్, కార్తీక్‌చారి పాల్గొన్నారు.


ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎంపీపీ


ర్యాలీ నిర్వహిస్తున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, గిరిజనులు

బీఆర్‌ఎస్‌కు అండగా గిరిజనులు

జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్

కడ్తాల్: గిరిజనుల సంక్షేమాభివృద్ధికి గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని, కావునా బీఆర్‌ఎస్‌కు అండగా నిలివాలని జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో నిర్వహించిన 'బీఆర్‌ఎస్ గిరిజన గర్జన సభ'కు కడ్తాల్ మండలం నుంచి జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో గిరిజనులు తరలివెళ్లారు.ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహం నుంచి, తలకొండపల్లి కూడలి వరకు గిరిజనులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దశరథ్‌నాయక్ మాట్లాడుతూ.. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో గిరిజనుల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని చెప్పారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో పాటు, తండాల మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి చేసిందని తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, ఎంపీటీసీ ప్రియారమేశ్‌నాయక్, మాజీ సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహరెడ్డి, సాయిలు, హరిచంద్‌నాయక్, లోకేశ్‌నాయక్, హర్యానాయక్, రాములునాయక్, శ్రీనునాయక్, పాండునాయక్, బిక్కునాయక్ తదితరులు ఉన్నారు.

వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక షెడ్


వ్యాపారుల కోసం నిర్మిస్తున్న ప్రత్యేక షెడ్

ఇబ్రహీంపట్నం: వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక షెడ్‌ను ఇబ్రహీంపట్నం పాత బస్తీలో నిర్మిస్తున్నారు. గతంలో పాతబస్తీలో ఉన్న పోలీస్‌స్టేషన్‌ను ప్రధాన రహదారిపై నూతనంగా నిర్మించిన భవనంలోకి తరలించిన సంగతి తెలిసిందే. ఈ ఖాళీస్థలంలో మిషన్ భగీరథ మంచినీటి ట్యాంకును గతంలోనే నిర్మించారు. మిగిలిన ఖాళీ స్థలాన్ని ప్రజలకు ఉపయోగపడేలా మున్సిపల్ యంత్రాంగం తీర్చిదిద్దుతున్నారు. బస్తీ దవాఖాన, డ్వాక్రా భవనం, వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక షెడ్‌ను నిర్మించాలని నిర్ణయించారు. పూర్తిగా వెనుకబడిన పాతబస్తీని అభివృద్ధి చేసేందుకు మున్సిపల్ యంత్రాంగం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ప్రస్తుతం వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక షెడ్‌ను నిర్మిస్తున్నారు. ఈ షెడ్‌లో చిన్నచిన్న దుకాణాలను ఏర్పాటు చేసి రోడ్డు పక్కన వ్యాపారం చేసుకునే వ్యాపారులకు కేటాయించనున్నారు. ఈ మేరకు నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. మున్సిపాలిటీ, మెప్మాలు సంయుక్తంగా నిర్మాణం చేపట్టారు. సమాన స్థాయిలో రూ.4.5 లక్షల చొప్పున సుమారు రూ.9 లక్షలతో మెప్మా, మున్సిపాలిటీ నిధులు నిర్మాణానికి కేటాయించాయి. త్వరితగతిన ఈ నిర్మాణం పూర్తి చేసి ఎన్నికల కోడ్ ముగియగానే వ్యాపారులకు షాపులను కేటాయించనున్నారు.

రూ.9 లక్షలతో నిర్మాణం



వీధి వ్యాపారులు క్రయవిక్రయాలు జరుపుకొనేందుకు సరైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక షెడ్‌ను నిర్మిస్తున్నాం. మెప్మా ద్వారా రూ. 4.5 లక్షలు, మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ.4.5 లక్షల నిధులతో ఈ నిర్మాణ పనులు చేపట్టాం. ఈ షెడ్‌లో ఏర్పాటు చేసే చిన్నచిన్న దుకాణాలను వీధి వ్యాపారులకు కేటాయిస్తే స్థానికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

– రవీంద్రసాగర్, మున్సిపల్ కమిషనర్

క్యామ మల్లేశ్ గెలుపునకు కృషి

బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్


మంచాల: ఆరుట్లలో ప్రచారం చేస్తున్న క్యామ ఆరోని తదితరులు

యాచారం: విస్తృత ప్రచారం నిర్వహించి భువనగిరి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించుకుందామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేశ్‌గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని నందివనపర్తిలో గురువారం బీఆర్‌ఎస్ ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనేక హామీలతో అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ రైతుబంధు ఇవ్వలేదు, రుణమాఫీ చేయలేదు, ఇళ్లు, ఇంటి స్థలాలు ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నెలల కాలం కాకముందు ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని విమర్శించారు. అనంతరం నందివనపర్తి గ్రామశాఖ అధ్యక్షుడిగా కొండాపురం శ్రీశైలం, ఉపాధ్యక్షుడిగా బర్ల శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా యంజాల చంద్రకాంత్, బూత్ అధ్యక్షుడిగా పంది వంశీ, ఉపాధ్యక్షుడిగా లింగం, ప్రధాన కార్యదర్శిగాక్రాంతిలను నియమించారు. కార్యక్రమంలో నందివనపర్తి గ్రామ మాజీ సర్పంచ్ రాజు నాయక్, మాజీ ఉప సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వేయాలి

మంచాల: కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని క్యామ మల్లేష్ కూతురు క్యామ ఆరోని కోరారు. గురువారం మంచాలలోని ఆరుట్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజల ఓట్లు అడిగారు. అలాగే, ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. క్యామ మల్లేశ్ బడుగు, బలహీన వర్గాలకు చెందిన బీసీ బిడ్డ అన్నారు. గత 40 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్నాడని తెలిపారు. ప్రజల కోసం పని చేసే క్యామ మల్లేశ్‌ను ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంత సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. పిలుస్తే పలికే ప్రజానాయకుడు, నిత్యం ప్రజల మధ్య ఉండే వ్యక్తి క్యామ మల్లేశ్ అని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చీరాల రమేశ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సికిందర్‌రెడ్డి, నాయకులు రఘుపతి, కృష్ణ, శ్రీశైలం, రాము, జంగయ్య, జానీ పాష, వెంకటేశ్, కృష్ణ, జంగయ్య, వినోద్‌కుమార్, సతీష్ పాల్గొన్నారు.


యాచారం: ప్రచార కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రమేష్‌గౌడ్ తదితరులు

భువనగిరికోటపై కాంగ్రెస్ జెండా ఎగరాలి

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

యాచారం: ఎంపీ ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రచారం ముమ్మరం చేయాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పిలుపునిచ్చారు. యాచారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు గురువారం ఇబ్రహీంపట్నం ప్రజాభవన్‌లో ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భువనగిరి ఎంపీగా అత్యధిక మెజారీతో చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించడం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. అనంతరం యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే, పార్టీ శ్రేణులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహ, ఎండీ గౌస్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే రంగారెడ్డిని కలిసిన నాయకులు

భరత్‌ప్రసాద్‌ను గెలిపించండి


కడ్తాల్: మైసిగండిలో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

కడ్తాల్: నాగర్‌కర్నూల్ లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న యువ నాయకులు భరత్‌ప్రసాద్‌ను, ప్రజలు ఆశీర్వాదించి, భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా బీజేపీ నాయకులు రాందాస్‌నాయక్, రెడ్యానాయక్ కోరారు. గురువారం మండలంలోని మైసిగండి గ్రామంలో భరత్‌ప్రసాద్‌కు మద్దతుగా ఆ పార్టీ నాయకులతో కలిసి విస్తృత ప్రచారం చేశారు. గ్రామంలోని కాలనీలతో పాటు, గ్రామ సమీపంలోని ఉపాధిహామీ కూలీలను కలిసి, గత పది సంవత్సరాలుగా మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు శివకుమార్, రవి, లక్ష్మన్, మహేశ్, నవీన్, ప్రవీణ్ ఉన్నారు.

భరత్‌కు మద్దతుగా..

తలకొండపల్లి: నాగర్‌కర్నూల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ ప్రజల మనిషి అని బీజేపీ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ బక్కికుమార్ అన్నారు. భరత్ ప్రసాద్ మద్దతుగా బక్కికుమార్ ఆధ్వర్యంలో మండలంలోని చంద్రధన, జూలపల్లి, రాంపూర్, తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బక్కికుమార్ మాట్లాడుతూ.. భరత్ ప్రసాద్‌ను ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తాడని పేర్కొన్నారు. భరత్‌కు రాజకీయ అవకాశం కల్పించి దీవించి, మీ అమూల్యమైన ఓటును కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బలహీన వర్గాల సంక్షేమం , అభివృద్ధి దిశగా మోదీ పాలను సాగుతోందన్నారు. కార్యక్రమంలో టికే ప్రసాద్, కుమార్, భగవంతు, సురేష్, మనోహర్, అజయ్, వెంకటేష్, రాజు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.